## 360 వ అధ్యాయం

# ٣٦٠ - بَابُ كَرَاهَةِ الْمَدْحِ فِي الْوَجْهِ لِمَنْ خِيفَ عَلَيْهِ مَفْسَدَةٌ مِنْ إِعْجَابٍ وَنَحْوِهِ، وَجَوَازِهِ لِمَنْ أُمِنَ ذٰلِكَ فِي حَقِّهِ

# గర్వాహంకారాలకు లోనవుతాడేమోనన్న భయముంటే అతన్ని అతని సమక్షంలో పొగడరాదు, ఒకవేళ అలాంటి భయంలేని పక్షంలో అతని సమక్షంలో పొగిడినా తప్పులేదు

١٧٩٠ - عَنْ أَبِي مُوسَى الأشْعَرِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سَمِعَ النَّبِيُّ ﷺ رَجُلاً يُثْنِي عَلَى رَجُلٍ وَيُطْرِيهِ فِي المِدْحَةِ، فَقَالَ: «أَهْلَكْتُمْ، أَوْ قَطَعْتُمْ ظَهْرَ الرَّجُلِ» متفقٌ عليهِ. «وَالإِطْرَاءُ»: المُبَالَغَةُ فِي المَدْحِ.

1790. హజ్రత్ అబూ మూసా అష్అరీ (రజి) కథనం: ఒక వ్యక్తి మరొక వ్యక్తిని మితిమీరి పొగడసాగాడు. దైవప్రవక్త (సల్లం) అది విని, "నువ్వు అతన్ని నాశనం చేశావు (లేక) నువ్వు అతని నడుం విరగ్గొట్టావు" అని మందలించారు. (బుఖారీ-ముస్లిం)

'ఇత్రా' అంటే పొగడ్తలో అతిశయిల్లటం అన్నమాట.

*(సహీహ్ బుఖారీలోని షహాదత్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని జుహ్ద్ ప్రకరణం)*

١٧٩١ - وَعَنْ أَبِي بَكْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَجُلاً ذُكِرَ عِنْدَ النَّبِيِّ ﷺ، فَأَثْنَى عَلَيْهِ رَجُلٌ خَيْراً، فَقَالَ النَّبِيُّ ﷺ: «وَيْحَكَ، قَطَعْتَ عُنُقَ صَاحِبِكَ» يَقُولُهُ

1791. హజ్రత్ అబూ బక్రా (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) సమక్షంలో ఒక వ్యక్తి ప్రస్తావన వచ్చింది. అప్పుడు ఒకతను ఆ వ్యక్తిని పొగిడాడు. అది విని దైవప్రవక్త (సల్లం) "అయ్యో నీ

مِرَاراً «إنْ كَانَ أَحَدُكُمْ مَادِحاً لَا مَحَالَةَ، فَلْيَقُلْ: أَحْسِبُ كَذَا وكَذَا إنْ كَانَ يَرى أَنَّهُ كَذٰلِكَ وَحَسِيبُهُ اللهُ، وَلَا يُزَكَّى عَلَى اللهِ أَحَدٌ» متفقٌ عليه.

పాడుగాను! నీవు పొగడ్తలతో నీ మిత్రుని మెడ నరికేశావు" అన్నారు. ఆయన (సల్లం) ఈ మాట అనేకసార్లు అన్నారు. తర్వాత ఇలా ఉపదేశించారు: (చూడండి!) మీలో ఎవరికయినా మీ సోదరుణ్ణి పొగడటం అవసరం అనిపిస్తే ఈ విధంగా అనాలి: "నేనతన్ని గురించి ఆ విధంగా, ఈ విధంగా అను కుంటున్నాను. తనూ ఒకవేళ అలాగే అను కుంటూ ఉన్నట్లయితే, అతని లెక్క తీసుకునే వాడైతే అల్లాహ్‌యే. అల్లాహ్ ముందు ఎవరూ తమను పవిత్రులుగా ప్రకటించుకోరాదు."

*(సహీహ్ బుఖారీలోని షహాదత్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని జుహ్‌ద్ ప్రకరణం)*

١٧٩٢ ـ وَعَنْ هَمَّامِ بْنِ الْحَارِثِ، عَنِ المِقْدَادِ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَجُلاً جَعَلَ يَمْدَحُ عُثْمَانَ رَضِيَ اللهُ عَنْهُ، فَعَمَدَ المِقْدَادُ، فَجَثَا عَلَى رُكْبَتَيْهِ، فَجَعَلَ يَحْثُو فِي وَجْهِهِ الْحَصبَاءَ، فَقَالَ لَهُ عُثْمَانُ: مَا شَأْنُكَ؟ فَقَالَ: إنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «إذَا رَأَيْتُمُ المَدَّاحِينَ، فَاحْثُوا فِي وُجُوهِهِمُ التُّرَابَ» رَوَاهُ مسلم.

1792. హజ్రత్ హమ్మామ్ బిన్ హారిస్ మిఖ్‌దాద్ (రజి) నుండి చేసిన కథనం: ఒకతను ఉస్మాన్ (రజి) ముందు ముఖస్తుతి చేయసాగాడు. అది చూసి మిఖ్‌దాద్ (రజి) ఉద్దేశ్యపూర్వకంగా మోకాళ్ళ మీద కూర్చొని ముఖస్తుతి చేస్తున్నవాడి నోట్లో కంకర రాళ్ళు వేయసాగారు. అది చూసి ఉస్మాన్ (రజి) (ఆశ్చర్యపోయి) "ఏమిటీ మీరు చేస్తుంది?" అని అడిగారు. అందు కాయన సమాధానమిస్తూ, "మీరు ముఖస్తుతి చేసే వారిని చూస్తే వారి

మొహం మీద మన్నుపోయండి అని దైవప్రవక్త (సల్లం) ప్రబోధించారు" అని చెప్పారు (ముస్లిం).

*(సహీహ్ ముస్లింలోని జుహ్ద్ ప్రకరణం)*

فَهٰذِهِ الأَحَادِيثُ فِي النَّهْيِ، وَجَاءَ فِي الإِبَاحَةِ أَحَادِيثُ كَثِيرَةٌ صَحِيحَةٌ. قَالَ الْعُلَمَاءُ: وَطَرِيقُ الْجَمْعِ بَيْنَ الأَحَادِيثِ أَنْ يُقَالَ: إِنْ كَانَ الْمَمْدُوحُ عِنْدَهُ كَمَالُ إِيمَانٍ وَيَقِينٍ، وَرِيَاضَةُ نَفْسٍ، وَمَعْرِفَةٌ تَامَّةٌ بِحَيْثُ لا يَفْتَتِنُ، وَلا يَغْتَرُّ

గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మాలై) ఇలా అంటున్నారు: పై హదీసులన్నీ కూడా ముఖస్తుతి చేయకూడదని తాకీదు చేస్తున్నాయి. అయితే ముఖస్తుతి చేయవచ్చుని చెప్పే ప్రామాణికమైన హదీసులు కూడా ఎన్నో ఉన్నాయి.

పండితుల అభిప్రాయం ప్రకారం ఈ రెండు రకాల హదీసులు సమరసం చెందే విధానం ఎలాగుంటుందటే- ముఖస్తుతి చేయబడే వ్యక్తి పరిపూర్ణ విశ్వాసం, నమ్మకం కలిగి ఉండి, హృదయ సాధన చేయగలవాడై, పరిపూర్ణ అవలోకనం కలిగి ఉండటం మూలంగా ముఖస్తుతి వల్ల పరీక్షకు లోనయ్యే లేక అతని మనసు మోసానికి గురయ్యే ప్రమాదం లేకుంటే- అసలు అతని మనసు సంతోషించేది కాకపోయినట్లయితే - అలాంటప్పుడు ముఖస్తుతి చేయటం హరామ్ (నిషిద్ధం) కాదు, మక్రూహ్ (అవాంఛనీయం) కూడా కాదు. ఒకవేళ పైన పేర్కొనబడిన వాటిల్లో ఏదయినా ఒకటి జరుగుతుందన్న భయముంటే అలాంట

بِذٰلِكَ، وَلَا تَلْعَبُ بِهِ نَفْسُهُ، فَلَيْسَ بِحَرَام وَلَا مَكْرُوهٍ، وَإِنْ خِيفَ عَلَيْهِ شَيْءٌ مِنْ هٰذِهِ الأُمُورِ، كُرِهَ مَدْحُهُ فِي وَجْهِهِ كَرَاهَةً شَدِيدَةً، وَعَلَى هٰذَا التَّفْصِيلِ تُنَزَّلُ الأَحَادِيثُ المُخْتَلِفَةُ فِي ذٰلِكَ. وَمِمَّا جَاءَ فِي الإِبَاحَةِ قَوْلُهُ ﷺ لأَبِي بَكْرٍ رَضِيَ اللهُ عَنْهُ: «أَرْجُو أَنْ تَكُونَ مِنْهُمْ» أَيْ: مِنَ الَّذِينَ يُدْعَوْنَ مِنْ جَمِيعِ أَبْوَابِ الْجَنَّةِ لِدُخُولِهَا، وفي الحَدِيثِ الآخَرِ: «لَسْتَ مِنْهُمْ»، أَيْ: لَسْتَ مِنَ الَّذِينَ يُسْبِلُونَ أُزُرَهُمْ خُيَلَاءَ. وَقَالَ ﷺ لِعُمَرَ رَضِيَ اللهُ عَنْهُ: «مَا رَآكَ الشَّيْطَانُ سَالِكاً فَجّاً إِلَّا سَلَكَ فَجّاً غَيْرَ فَجِّكَ» وَالأَحَادِيثُ فِي الإِبَاحَةِ كَثِيرَةٌ، وَقَدْ ذَكَرْتُ جُمْلَةً مِنْ أَطْرَافِهَا فِي كِتَابِ: «الأَذْكَارِ».

ప్పుడు ముఖస్తుతి చేయక పోవడం మంచిది. వీటి గురించి వచ్చిన హదీసులపై ఈ వివరాల కనుగుణంగానే భాష్యం చెప్పటం జరిగింది. ముఖస్తుతి చేయవచ్చని చెప్పే హదీసుల్లో ఒకటి ఏమిటంటే అందులో దైవప్రవక్త (సల్లం) అబూబక్ర్ (రజి)తో, "మీరు కూడా వారిలోనివారేనని నా అభిప్రాయం" అని అన్నారు. అంటే స్వర్గంలోకి ప్రవే శించేటప్పుడు స్వర్గపు అన్ని ద్వారాల నుండి మీరు స్వాగతించబడతారని నేను భావిస్తున్నాను (అన్నది దైవప్రవక్త గారి ప్రవచన ఉద్దేశం).

వేరొక ఉల్లేఖనంలో దైవప్రవక్త (సల్లం) అబూబక్ర్ (రజి)తో, "మీరు అలాంటి వారు కారు" అని అన్నారు. అంటే అహంకారంతో తమ లుంగీని గిలకల క్రిందికి వ్రేలాడదీసేవారి లాంటి వారు కారని దాని అర్థం. (మరొక సందర్భంలో) దైవప్రవక్త (సల్లం) ఉమర్ (రజి)తో "మీరు ఒక దారిలో నడుస్తుండగా షైతాన్ చూస్తే వాడు ఆ దారిని వదలిపెట్టి మరోదారిన వెళ్ళిపోతాడు" అని అన్నారు.

ముఖస్తుతి చేయవచ్చని చెప్పే హదీసులు చాలా ఉన్నాయి. వాటిలో కొన్నింటిని నేను "కితాబుల్ అజ్కార్" లో పేర్కొన్నాను.